నారాయణశతకము

భాగవతమును రచియించిన

బమ్మెర పోతనామాత్య

విరచితము.

వడ్డాది సుబ్బరాయ కవివర్యులచేత

పరిశోధితము.

మొదటిసారి సత్యాగ్రహవ్రత దీక్షితులకొఱకు

ప్రత్యేకముగ

రాజమహేంద్రవరము

శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడెను.

శాలివాహనశకము ౧౮౫౧.

సర్వస్వామ్యసంకలితము]   [వెల రు 0-౪-0.

పీఠిక

ఈశతకము సార్వజనిక పుస్తక భాండాగారమునఁ జిరకాలమునుండియున్నట్లు నే నెఱుఁగుదును. ఇది శ్రీమద్భాగవతమును, దెనిఁగించిన బమ్మెర పోతనామాత్యకృతమని గద్యవలనఁ దెలియుచున్నది. గ్రంథశైలియందును, కొన్ని వ్యాకరణదోషములయందును భాగవతమునకు సంపూర్ణమగు పోలికతో నున్నది. ఈశతకమునకుఁ బెద్దాపురమునుండి యొక తాళపత్రగ్రంథమును, మఱియొకచోటనుండి కాగితపుఁబ్రతియు, రాజమహేంద్రవరమువారు సంపాదించిరి. ఒకప్రతి నీపత్తువారు సంపాదించినట్లు వింటిని. ప్రస్తుతము నేనీభక్తాగ్రేసరుండగు నందు భక్తిచే రాజమహేంద్రవరపుఁ బ్రతి ననుసరించియే దీనిఁ దొందరగా నొక్కదినములో ముద్రింపించితిని. దేహారోగ్యము సరిగ లేకున్నను గ్రంథపరిశోధనము నుత్సాహముతో నాకుఁ దోడ్పడి సాయమొనరించిన శ్రీయుత వడ్డాది సుబ్బారాయకవివర్యులకుఁ గృతజ్ఞుఁడను. ఈగ్రంథము పోతన్న చిన్నతనమునందు మంచిధారగల కవితాశక్తి గలిగి శుద్ధపాండిత్యముచే రచియించి, క్రమముగా మహాపండితుఁడై భాగవతము రచియించినట్లు నమ్మవచ్చును. కావున నాతని సహజపాండిత్యాభిరుదమునకిది తార్కాణము కావచ్చునని నాయభి

ప్రాయము. పద్యములనడక, భావములు, నతిరమ్యములయ్యు భాషాదోషములెల్లవిధములైనవి యిందుఁగన్పట్టుచున్నవి.

వివరమగు పీఠికయు, గ్రంథవిమర్శనమును పాఠభేదములును రెండవముద్రణమునఁ జేర్పఁబ్రయత్నించెదను. ఈగ్రంథము ముద్రించుకొనుటకిచ్చిన సార్వజనికపుస్తకాలయము వారికి నాకృతజ్ఞతావందనము లర్పించుచున్నాను. ఇదియొక్క- దినములో ముద్రింపించిన ముద్రాలయాధికారులకు నావందనములు.

కాగితపుకరవుచే నతిస్వల్పముగ నీశతకమును ముద్రించినందునఁ గొంచెమధికమూల్యము నిర్ణయింపవలసివచ్చినందులకు మహాశయుల మన్నింపఁ గోరెదను.

హస్తప్రతులలోనొకటి సార్వజనికపుస్తకభాండాగారమునకు వేము నరసయ్యగారిచే నొసంగఁబడినది.

ప్రాయికముగా యథామాతృకముగా ముద్రింపఁబడినది.

ఇట్లు

పిఠాపురము.
5—4—19.

వంగూరి సుబ్బారావు.
ఆంధ్రపరిశోధకమహామండలి.

నారాయణశతకము

శా. శ్రీరామామణిపాణిపంకజ మృదుశ్రీతజ్ఞపాదాబ్జ శ్రీం
గారాకారశరీర చారుకరుణాగంభీర సద్భక్తమం
దారాంభోరుహపత్రలోచన కళాధారోరుసంపత్ప్రదా
పారావారవిహార! నాదురితముల్ ఖండింపు నారాయణా. ౧

మ. కడకుం బాయక వేయినోళ్ళ గలయాకాకోదరాధీశుఁడుం
గడముట్ట న్వివరింపలేక నిగుడన్ గాత్రిలంగ నొప్పారు మి
మ్మడరన్ సన్నుతిసేయ నాదువశమే యజ్ఞానిలోభాత్ముఁడన్
జడుఁడ న్మూర్ఖుఁడ నైకజిహ్వుఁడ జనస్తబ్ధుండ నారాయణా. ౨

శా. నే నీదాసుఁడ నీవు నాపతివి నిన్నేకాని యొం డెవ్వరిన్
ధ్యానింపం బ్రణుతింప నట్లగుటకు న్నానేర్పుచందంబునన్
నీనామస్తుతు లాచరించు నెడల న్నేతప్పులుం గల్గినన్
వానిన్ లోఁగొనుమయ్య తండ్రి! విహితవ్యాపార నారాయణా. ౩

మ. నెరయ న్నిర్మల మైననీస్తుతి కథానీకంబు పద్యంబులో
నొరగుల్ మిక్కిలి గల్గెనేనియుఁ గను న్యోగ్యంబె చెప్పింపఁగా
చెఱకుం బైనను వంకఁబోయినఁ గనుం గుజ్జయినన్ జేడెత్తి సం
జెఱుకుంగోలను తీపు గాక కలదే చే దెందు నా|| ౪

మ. చదువుల్ పెక్కులు సంగ్రహించి విపులం జాలంగ సుజ్ఞాని నై
మదిలోఁ బాయక నిన్ను నిల్పఁదగు నామర్మంబు వీక్షింపఁడే
మొదలం గాడిద చారుగంధవితతుల్ మోవంగ శక్యంబె కా
కది సౌరభ్యపరీక్ష జూడ కుశలేయవ్యక్త నా|| ౫

నారాయణశతకము.

మ. బలిఁ గర్వంబు కరాట మివ్వసుధ నెల్ల న్వ్రెంచెఁబో నీకథా
నరి కర్బ్యాగము నించిన న్నితరమా వ్యర్థార్థకామోదముల్
పెంచం బూనినయక్కరాటము తుదిన్ జేతేకరాటం బె పో
చలదిందీవరపత్రశ్యామ చనఘనశ్యామాంగ నా॥ ౬

మ. మదమార న్నచలేంద్రజాధిపతికి న్మస్తాగ్రమాణిక్య మై
మునికోపానలదగ్ధరాజతతికి న్ముక్తిస్ఫురన్మార్గమై
యొనయన్ సాయకశాయికిం జననియై యేపారుమిన్నేటికిం
జని మూలం బగునంఘ్రి నాదుమదిలోఁ జర్చింతు నా॥ ౭

మ. నీపుత్రుండు చరాచరప్రతతుల న్నిర్మించి పెంపారఁగా
నీపుణ్యాంగన సర్వజీవతతుల న్నిత్యంబు రక్షింపఁగా
నీపాదోదక మీజగత్త్రయముల న్నిష్పాపులం జేయఁగా
నీపెం పేమని చెప్పవచ్చు సుగుణా నిత్యాత్మ నా॥ ౮

శా. బ్రహ్మాండావలిలోన సత్త్వగుణివై బాహ్యంబునం దాదిమ
బ్రహ్మఖ్యంబరతత్త్వభోగములకున్ భవ్యాధినాథుండ వై
బ్రహ్మజ్ఞానమనస్కుభక్తతులకున్ భావింపరా కున్న నీ
బ్రహ్మన్యాపుల నెన్న నాదువశమే చిన్మాత్రప నా॥ ౯

మ. ధర సింహాసన మై నభంబు గొడు గై తద్దేవతల్ భృత్యు లై
పరమామ్నాయము లెల్ల నందిగణ మై బ్రహ్మాండ మాగార మై
సిరి భార్యామణి యై విరించి కొడు కై శ్రీగంగ సత్పుత్రి యై
వరుస న్నీఘన • జసంబు నిజ మై వర్ధిల్లు నా॥ ౧౦

మ. మగమీనాకృతి వార్ధిఁ జొచ్చి యసుర న్మర్దించి యవ్వేదముల్
మగుడం దెచ్చి విరించి కిచ్చి యతని న్మన్నించి యేపారఁగాఁ
బగ సాధించిన దివ్యమూర్తి వని నే భావింతు నెల్లప్పుడున్
ఖగరాజధ్వజ భక్తవత్సల జగత్కారుణ్య నా॥ ౧౧

మ. అమరుల్ రాక్షసనాయకుల్ కడఁకతో నత్యంతసామర్థ్యు లై
భ్రమరీదండము మందరాచలముగాఁ బాథోనిధిం ద్రచ్చఁగా

సమకించెన్ భువనత్రయంబును గిరుల్ సంతాపముల్ ప్రొగ్గినం
గమనం బై భరియించి మించినజగత్కల్యాణ నా॥ ౧౨

శా. భీమాకారవరాహ మై భువనముల్ భీతిల్లి కంపింప ను
ద్దామోర్వింగొనిపోయి నీరనిధిలోఁ డాగున్నగర్వాంధునిన్
హేమాక్షాసురు వీఁక డాకి జయలక్ష్మిన్ గారవింపంగ నా
భూమిం దక్షిణదంష్ట్ర నెత్తిన నినుం బూజింతు నా॥ ౧౩

శా. స్తంభంబందు నృసింహమై వెడలి యచ్చండాట్టహాసధ్వనుల్
దంభోళిం గఱువంగ హేమకశిపోద్దండాసురాధీశ్వరుం
శుంభద్గర్భము వ్రచ్చి వానిసుతునిన్ శోభిల్ల మన్నించి య
జ్జంభారాతిని బ్రీతిఁ జేర్చిన నినుంజర్చింతు నా॥ ౧౪

మ. మహిఁ బాయ న్నాకసముం బదద్వయపరీమాణంబుగాఁ బెట్టి యా
గ్రహ మొప్పం బలిమస్తకం బొకపదగ్రస్తంబు గావించి యున్
విహరించింద్రి విరించి శంకరముఖాభిఖ్యాతదివ్యాకృతిన్
సహజం బై విలసిల్లు వామనలసత్కల్యాణ నా॥ ౧౫

మ. ధరణిన్ రక్తమహాహ్రదంబు లెలమిం ద్రైలోక్యరుద్దప్తమై
పరగం బైతృకతర్పణంబు కొలఁదై బఖ్యాతిగాఁ దీవ్రతన్
నిరవద్యోక్కృత్శిమారుక్షత్రవరుల స్నేపార నిర్జించి త
త్పరశుభ్రాజితరామనామ మొనరన్ భావింతు నా॥ ౧౬

మ. పరుసం దాటకిఁ జంపి కౌశికు మఘస్వాస్థ్యంబుగాఁ జేసి శం
కరుచాపం బొగిఁ ద్రుంచి జానకిఁ దగం గళ్యాణమై తండ్రిపం
పరుదారన్ వనభూమి కేగి జగదాహ్లాదంబుగా రావణుం
ధరణిం గూల్చిన రామనామమున్ కడు ధన్యంబు నారాయణా. ౧౭

మ. యదువంశంబునఁ గృష్ణుకగ్రజుఁడవై యాఖిల శౌర్యోన్నతిన్
మదవద్ధేనుక దానవాద్యసురలన్ మర్దించి లీలారసా
స్పదకేళీరతి రేవతీవదనకంజాతాంత భృంగంబవన్
విదితంబౌ బలరామమూర్తివని నిన్ వీక్షింతు నారాయణా. ౧౮

మ. పురముల్మూఁడును మూఁడులోకములు నేప్రొద్దున్విదారింపఁ ద
త్పురనారీ మహిమోన్నతుల్ చెడుటకై బుద్ధుండవై బుద్ధితో
వరుసం దద్వ్రత సేవఁజేయుటకునై వారిం బ్రబోధించి య
ప్పురముల్ గెల్చిన మీయుపాయము జగత్పూజ్యంబు నారా॥ ౧౯

మ. కలిధర్మంబున బాపఁ సంకలితులై గర్వాంధులై తుచ్ఛులై
కులశీలంబులు మాని హేయగతులం గ్రొవ్వారు దుష్టాత్ములం
బలిగాఁ జేయఁదలంచి ధర్మమెలమిం బాటించి నిల్పంగ నిం
పలరంగల్క్యవతార మొందఁగల నిన్ భావింతు నారా॥ ౨౦

మ. ఇరవొందం సచరాచరప్రతతుల న్నెన్నంగ శక్యంబె కా
కరయన్ పద్మభవాండ భాండచయమున్నారంగ మీకుక్షిలో
నరుదారన్నదయింపఁ బెంప నడపన్నన్నారి కేళోద్భవాంతరవాః
పూరము చందమొంద దెప్పనుం దైత్యారి నారా॥ ౨౧

మ. దళదిందీవర నీలనీరద సముద్యద్భాసితాకార శ్రీ
లలనా కౌస్తుభచారువక్ష విబుధశ్లాఘ్యోద్భవ స్థాన కో
మలనాభీ చరణారవింద జనితామ్నాయాద్య గంగా! లస
జ్జలజాతాయత నేత్ర నిన్ను మదిలోఁ జర్చింతు నారా॥ ౨౨

మ. జగదాధారక భక్తవత్సల కృపా జన్మాలయాపాంగ! భూ
గగ నార్కేందుజలాత్మ పావక మరుద్గాత్ర! ప్రదీప ప్ర
యోగిగణస్తుత్య మహాఘనాశన! లసద్గీర్వాణసంసేవితా!
త్రిగుణాకార! ముకుంద! నాదుమదిలో దీపింపు నారా॥ ౨౩

మ. భూతవ్రాతము నంబుజాసనుఁడవై పుట్టింతు విష్ణుండవై
ప్రీతిం బ్రోతు హరుండవై చెఱుతు నిర్భేద్యుండవై త్రైగుణో
పేతంబై పరమాత్మవై నిలుతు నీపెంపెవ్వరుం గానర
జ్ఞాతోద్భూత సుజాత పూజిత పదాబ్జశ్రేష్ఠ నారా॥ ౨౪

మ. వరనాభీ ధవళాంబుజోదరమునన్ వాణీశుఁగల్పించి య
ప్పరమశ్రేష్ఠుని ఫాలమందు శివునిం బుట్టించి యామేటికిం

జరమోత్తంసముగా నియత్తలనదిం బొదంబులంగన్న మీ
సరి యెవ్వారలు మీరుదక్కఁగ రమాసాధ్వీశ నారా॥ ౨౫

మ. ప్రభమీనాభి జనించిన లసత్పద్మోరుపద్మంబునం
బ్రభవంబైన విరించి ఫాలజనితప్రస్వేద సంభూతుఁడై
యభిధానంబును గోరి కాంచెను భవుండార్యేశు లూహింపఁగా
నభవాఖ్యుండవు నిన్నెఱుంగవశమే యజ్ఞాత్మ నారా॥ ౨౬

మ. పటుగర్భాంతరగోళభాగమున నీబ్రహ్మాండభాండంబు ప్రా
కట దివ్యాద్భుతలీలఁ దాల్చిజనితా కల్పాంతమంభోధిపై
వటపత్రాగ్రముఁజెంది యొప్పిన మిమున్వర్ణింపఁగా శక్యమే
నిటలాక్షాంబురుహాసనాదికులకు న్నిర్వాణ నారా॥ ౨౭

మ. సవిశేషోరు సువర్ణబిందులల సత్ప్రకాంక లింగాకృతిన్
భవుచే నుద్ధవుచే పయోజభవుచే పద్మారిచే భానుచే
దివిజేంద్రాది దిశాధినాయకులచే దీవ్యన్మునీంద్రాళిచే
నవదివ్యార్చన లందుమందువు రమానాధేశ నారా॥ ౨౮

మ. సర్వంబుం వసియించు నీతనువునన్ సర్వంబునందుం దగన్
సర్వాత్మా వసియింతు దీవనిమదిన్ సార్థంబుగాఁజూచి యా
గీర్వాణాదులు వాసుదేవుఁడనుచున్ గీర్తింతురేపొద్దు నా
శిర్వాదంబు భవన్మహామహిమ లక్ష్మీనాథ నారా॥ ౨౯

మ. గగనాద్యంచిత పంచతత్త్వమయమై కంజాత జాండావలిన్
సగుణబ్రహ్మమయాభ్యతం వనువమన్ సంసారివై చిత్కళా
సుగుణంబై విలసిల్లుదీవు నిరతస్థూలంబు సూక్ష్మంబునై
నిగమోత్తంస జయాదిహంసవిగుణా నిత్యాత్మ నారా॥ ౩౦

మ. ఎలనారంభకదీయ నామపఠనం బేమున్న చిత్తంబులో
బాలుపారందరిలుండు నేని యసుగల్ పొందంగ నెట్లో పెనున్
కలయంబావసు చేతఁబట్టు వను నక్కాష్టంబుపైఁ గీటముల్
నిలువన్నేర్చునె భక్తపోషణ కృపానిత్యాత్మ నారా॥ ౩౧

మ. కలయందిక్కులు నిండి చండతరమై కప్పారు మేఘౌఘముల్
వెలయఁ ఘోరసమీరణస్ఫురణచే వేషాయుచందంబునఁ
జలదంభోళి మృగాగ్ని తస్కరభుజా శతోరగవ్రాతముల్
దొలఁగున్నీదగు దివ్యమంత్రపఠనం దోషఘ్న నారా॥ 3౨

మ. కలుషాగాధ వినాశకారియగుచుం గైవల్యసంధాయియై
వలినొప్పారెడు మంత్రరాజమగు నీనామంబు ప్రేమంబుతో
నలరన్నెవ్వని వాక్కునంబొరయదే నన్నిమ ఘోరాత్మయుం
వెలయుంభూరుహకోటరంబదియు నూ వేదాత్మ నారా॥ 33

మ. పరమంబై పరతత్త్వమై సకలసంపత్సారమై భవ్యమై
సురసిద్ధోరగ యక్షపక్షిముని రక్షోహృద్గుహాంతస్స్ఫుర
ద్వరసుజ్ఞానసుదీపమై శ్రుతికళావ్యాపారమై సిద్ధమై
సరిలేకెప్పుడు నీదునామ మమరుఁ సత్యంబు నారా॥ 3౪

మ. అధికాఘౌఘతమో దివాకరమునై యద్రీంద్రజా జిహ్వకుఁ
సుఖయై వేదవినూత్నరత్నములకుఁ సూత్రాభిధానంబునై
బుధసందోహమనోహరాంకురమునై భూదేవతాకోటికిఁ
విధునై మీబహునామరాజి వెలయుఁ వేదాత్మ నారా॥ 3౫

మ. ఒనరన్ముక్తికిఁ ద్రోవపుణ్యములకుం బుట్టిల్లు మోక్షంబునం
దునికిస్థానము యిష్టభోగములకున్నుత్పత్తి యేప్రొద్దునుఁ
ఘనపాపంబులవైరి పద్రిపులకున్ గాలావసానంబు మీ
యనుతాంఘ్రిద్వయపద్మసేవనగదా విశ్వేశ నారా॥ 3౬

మ. భవరోగంబులమందు పాతకతమోబాలార్కబింబంబుక
ర్మవిషజ్వాలసుధా శుభాతురతుషారవ్రాతపాథోధిమూ
ర్తి విశ్వకైవల్యధనావలోకనకళాదివ్యాంజనశ్రేష్ఠమై
భువిలో మీదగు మంత్రరాజమమరుఁ భూతాత్మ నారా॥ 3౭

మ. వరుసన్ గర్మపిపీలికాకృమి తనూనల్పీక నాశంబులోఁ
బరగంగాపసియుండియుండెసు మహాపాపోరగశ్రేణికిం

బరిమోచ్చాటనమై రహస్యమహిమన్ బాటింపుచున్నండు నీ
తిరుమంత్రంబగు నంత్రినాజనుమరుం దన్యాత్మ నారా॥ ౩౮

మ. హరుఁడున్ బ్రహ్మాదిజనాఁ జనేశుని సుహృన్నయ్యంబరీషున్ ధ్రువుం
గరిఁ బ్రహ్లాదు విభీషణాఖ్యుని బలిన్ ఘంటాళిపుష్పాన్నరదున్
గను మొప్పన్విదురున్ బరాశరసుతున్ గాంగేయునిన్ ద్రౌపది
నగునక్రూరుని బాయకుండుచు భవన్నామంబు నారా॥ ౩౯

మ. శ్రీకిన్మందిరమైన వక్షము సురశ్రేష్ఠార్చ్యవస్థానమై
భీకంబాతము చంద్రికాంతరసుధాభివ్యక్త నేత్రంబులన్
లోకస్తుత్యమరున్నదీజనితయాలోలాంఘ్రియున్ గల్గుచున్
లోకారాధ్యుఁడవైన నిన్ను పుసు నాలోఁ జూతు నా॥ ౪౦

మ. ఇందుల్ విందులటంచు గోపరమణుల్ వ్రేపల్లెలోఁ జన్నచో
సందిల్ మ్రోయఁగ ముద్దుమోములర విన్నాణింపుచున్ సేయుచోఁ
డెంచంబుల్ పనివార రాగర దీవెలలన్ దేల్చు మీ
మందస్మేరము ఖేలమున్ గోచుల మాకున్ నిన్నింపుము నారా॥ ౪౧

మ. ఏఁదుల్ వచ్చిరి మీయశోదకడకున్ వేగంబె పాన్మత్రయ్యమో
నందానందన! చందనాంకురము! కృష్ణా! యింకఁబోవేమి మా
మందం జాతరసేయబోదమి మమ్మాత్రయంచు మిమ్మెత్తుకో
చందంబబ్బినవుబ్బుకొందురె ఘోషస్త్రీలు నారా॥ ౪౨

మ. అన్నా కృష్ణ మనేఁడు వేళల మీ దన్నార మీచట్లలో
వెన్నల్ మట్టుపమున్న నాకుణమున న్నీశ్వ్యాకృతిన్మాపై
యున్నన్ దిక్కులు చూచుచున్ దెగడి నోర్త్రీన్నగల్ సేయుచున్
గన్నుల్ మూయుచు శోదకున్ జిరుత్రై కన్పింతు నారా॥ ౪౩

మ. ఉల్లోలంబులుగాఁ గురుల్ నుదుటిపై నుప్పొంగి మోమెత్తి ధ
మ్మిల్లంబల్లలనాడ రాగరసమ్మిశ్రంబుగా నీవు వే
పల్లందాఁకుచు గోపగోనివహగోపస్త్రీలయుల్లంబు మీ
పిల్లంగ్రోవిని బట్టి రాదిగుచు నీ పెంపొప్పు నారా॥ ౪౪

మ. కసవొప్పన్ బసిమేసి పొద్దుగలుగం గాంతారముం బాసి
యప్పసియున్నీవును వచ్చునో యెదురుగా నైకొన్న గోపాంగనా
రసవద్వృత్తపయోధరద్వయహరిద్రాలేపనామోదముల్
పసిగొంచున్ బసిగొంచువచ్చుటలు నేభావింతు నారా॥ ౪౫

మ. చన్నుల్ మీఁదికి జాకరింపనటుముం జవ్వాడకందర్ప సం
పన్నాఖ్యంబు నటింపఁజూడ్కి కబరీభారంబు లూటాడఁగా
విన్నాణంబున నొప్పు గోపికలు గోబృందంబుతో వచ్చు మీ
వన్నెల్ కన్నులముంచి గ్రోలుటలు నే వర్ణింతు నారా॥ ౪౬

మ. పెరుగుల్ దచ్చుచు నొక్క గోపిక మిముం బ్రేమంబునం జూచి రా
గరసావేశత రిత్తపవ్వనిడియెం గవ్వంబు నీవు న్మరో
దారలీల గనుగొంచు దేవ నియత్యాభోషనుం బట్టి యీ
వరవృత్తాంతము లేను పుణ్యకథగా వర్ణింతు నారా॥ ౪౭

మ. కేలన్ గోలయు గూటి దిక్కుమనొగిం గీలించి నెట్టంబుగాఁ
బీలీపింఛముఁ జుట్టి నెన్నుదుట నంబింధావలిన్ గట్టి క
ర్ణాలంకారకదంబగుచ్ఛమధుమత్తాలీస్వనం బొప్పనీ
వాలన్ గాచిన భావమిట్టిదని నేవర్ణింతు నారా॥ ౪౮

మ. కాళిందీతటభూమి నాలకదుపుల్ గాలూది మేయన్ సము
త్తాలాలోలతమాలపాదపశిఖాతల్పుండవై వేణురం
ధ్రాళిన్ రాగరసంబు నింపవిలసద్రాగంబు సంధించి గో
పాలవ్రాతము గంతుగోయిలలుగా వర్ణింతు నారా॥ ౪౯

మ. రాణించెన్ గతమనంచు నీసహచరుల్ రా గిల్లిసోలఁగ మీ
వేణుక్వాణము వీనులన్ బడి మనోవీథుల్ బయల్ ముట్టఁగా
ఘ్రాణాగ్రంబులు మీఁది కెత్తుకొని లాంగూలంబులల్లార్చ గో
శ్రేణుల్ చిందులు ద్రొక్కియాడుటలు నేఁ జర్చింతు నారా॥ ౫౦

మ. పసులం గాపఁ దయేతెంచుఁగు మధురపాణియోల్లసద్వృత్త వా
గ్రసరారావము మోవి డాపెదురు గోరిబిం బెట్టినాడంచు నిన్

నారాయణశతకము.

గసరుల్ దోఁపఁగ నాఁడుగోపికల తద్ధానంబులన్ మన్మథ
వ్యసనాసక్తులఁజేయుచందములు నే వర్ణింతు నారా॥ ౫౧

మ. జడిమెంతో దడవర్వెఁ గెయ్యియులనన్ శైలంబుమా చేతులం
దిడుమన్నన్ జిఱువ్రేలతో నదలినన్ హీనోక్తిగీపెట్టనె
క్కుడుగోవుల్ బిగియమందరిందుఱ్ఱిపసులం గోవర్ధనాద్రిం దనూ[illegible]
గొడుగై యుండఁగఁ గేలఁబూనితిగదా గోవింద నారా॥ ౫౨

మ. లలితాకుంచితవేణియందవిమొల్లల్ జాఱ ఫాలస్థలిన్
దిలకంబొప్పలరంగఁ గుండలరుచుల్ దీపింపఁ జెక్కులన్
మొలకన్నవ్వుల చూపులోరగిల మేన్మువ్వంకలన్ బోవఁగా
వలఁగై కొందువుగాదె నీవు మురళీనాట్యంబు నారా॥ ౫౩

మ. మాపాలం గనుగొవ్వి గోపికలలో మత్తిల్లి వర్తింతువే
మాపాలంబలెవచ్చి యుండుదు వెసన్మాపాలలోనుండుమీ
మాపాలైన సుఖాత్మ పీవెయనుచో మన్నించితా గొల్లలన్
మాపాలంగలవేల్పు వీవెయని కామన్నింతు నారా॥ ౫౪

మ. ఒకకాంతామణి కొక్కఁడీవు మఱియున్నొక్కర్తె కొక్కండవై
సకలస్త్రీలకు సంతసంబలర రాసక్రీడ తన్మధ్యక
ల్పకమూలంబున వేణునాదరసమొప్పంగాఁ బదార్వేలగో
పికలం జెంది వినోదమొందు నెడ నీపెంపొప్ప నారా॥ ౫౫

మ. లలితంబైన భవత్తనూవిలసనన్ లావణ్యదివ్యామృతం
బలుఁగుల్లాఁ గటాక్షమధ్యములుగా నందండగోపాంగనల్
తలపుల్పాదులుగట్టి కందళితనూత్నస్త్రీలు వాటింతురా
నెలతల్ తీవెలుచైత్రవిస్ఫురణవగా నీయొప్ప నారా॥ ౫౬

మ. లీలన్ బూతకి ప్రాణవాయువులు పాలింక్షందు వెళ్ళించి దు
శ్శీలుం డైచను బండిదానవు వెసంజెండాడి పటందన్ని యా
గోలన్మద్దులుగూల్చి ధేనుదనుజున్ గోఁజెంగ గీల్గించి వే
మూలం గంసునిఁగొట్టి గోపికలకోర్కుల్ దీర్తు నారా॥ ౫౭

మ. రసనాగ్రంబున నీదు నామరుచియున్ రమ్యంబుగాఁ జెప్పుచున్
వసలారంగ భవత్కథాభిరతియున్ హస్తాబ్జయుగ్మంబులన్
వెస నీపాదసుపూజితాదియుగమున్ విజ్ఞానముఖ్యాత్మకున్
వెస నింపొందని వాఁడు దాఁ బశువు సూ వేదాత్మ నారా॥ ౫౮

మ. వరదుగ్ధాబ్ధి తరంగ డోలికలలో వైకుంఠలోకంబులో
చిరవిస్ఫార నయోధ్యలో మధురలో వ్రేపల్లెలో ద్వారకా
పురిలో నాడెడుభంగి నాదు మదిలో భూరిప్రసన్నాననాం
బురుహం బొప్ప నటించుటొప్పును సితాంభోజాక్ష నారా॥ ౫౯

మ. చల్లల్ త్రావియలోకయూరక నమ్ముకొను నా సంబోపుచోఁ ద్రోవ నీ
వుల్లాసంబున నడ్డకట్టి యుడనోద్యోగానులాపంబులన్
చల్లన్ జల్లని మాపు జల్లుమని గోపస్త్రీలపైఁ జల్లు మీ
చల్లం బోయు తెరంగు చిత్తమున నే జర్చింతు నారా॥ ౬౦

మ. కలయన్ వేదములున్ బురాణములు విఖ్యాతంబుగాఁ దెల్పి మీ
వలనం భక్తివిహీనుఁడైన పిదపన్ వ్యర్థప్రయత్నంబె పోఁ
గులకాంతామణి గొడ్డుపోయినగతిం గొవ్వాడు సస్యంబు దా
ఫలకాలంబున నీచపోవుపగిదిన్ పద్మాక్ష నారా॥ ౬౧

మ. స్నానంబుల్ నదులందు జేయుట గజస్నానంబు చందంబగున్
మౌనంబొప్పఁ బఠించు వేదమటవీ మధ్యంబులో నేడ్పగున్
నానాహోమములెల్ల బూడిదలలో నవ్వేల్చు నెయ్యౌచను
నీనామోక్తియు నీపదాబ్జరతియున్ లేకున్న నారా॥ ౬౨

మ. జలనీటందగు గొంపిపైఁ జిలికిన స్నానీట నేపాయు నా
లలపాపంబులకి దుర్భరత్వము మహోపాయంబునం బొందినం
బలువై జీవుని దొప్పఁ దోఁగినవి యీ బాహ్యంబునం బాయునే
పాలియుంగాక భవత్సుపాదజలముం బ్రోక్షింప నారా॥ ౬౩

మ. తనచిత్తాబ్జము మీపదాబ్జములకున్ తాత్పర్య సద్భక్తితం
తున బంధించిన బంధనంబుకెనం దుష్పాపపుంజంబు లె

ల్లను నీదై జనితాలవాల మహిమోల్లాసాభివృద్ధియొసఁగి దా
సున కింపొందుచు మోక్షవైభవముదా సుశ్లోక నారా॥ ౬౪

మ. తనువుం జీవుఁడు నేకమైనపిదపం ధర్మక్రియారంభుఁడై
యనయంబున్మది దన్నెఱుంగక తుదిన్మాయాయచే మగ్నుఁడై
తనుతత్వాది వియోగమైనపిదపం దానెవ్వఁడో నీదు ద
ర్శన మింపారఁగ భక్తవత్సల సితాబ్జసంకాశ నారా॥ ౬౫

మ. తనకున్ సాత్వికసంపదాస్పద మహాదాసోహభావంబునన్
ననయంబున్మది నన్యదైవభజనం బారంగ మూరుఁపుమన్
జనితాహ్లాదముతోడ నీచరణముల్ సద్భక్తిఁ బ్రార్థించి నిన్
గనుఁగొన్నంతనె కల్మషంబులడఁగుం గర్మఘ్న నారా॥ ౬౬

మ. పరికింపన్వ్యాళిభక్తిభేదములనున్ భవ్యంబుగామీఁదఁ మీ
చరణాంభోరుహ దర్శనంబుగలదే సద్భక్తి లేకున్న ని
ష్ఠురలోభోరుఁడు తన్నుఁదాఁపక పరబ్రహ్మంబుపై నాసలం
బొరయన్నేర్చునె దుర్లభంబున కృపాంభోజాక్ష నారా॥ ౬౭

మ. పరమజ్ఞాన వివేకపూరితమహాభవ్యాంతరాళంబునన్
పఁగన్నీ నిజ నామమంత్రమొనరన్ భక్తిన్ననుష్ఠింపుమం
దురితాన్వేషణకాలభూతము వెసన్ దూరంబుగా వాకట్టినాఁ
డెరుఁగన్ భవ్యపదంబు నొందుటకునై యవ్యక్త నారా॥ ౬౮

మ. సరఘోరాంధక బోధకారణ విపత్సంసార మాలిన్యమున్
పరమానంద సుయోగసర్మల లసద్భస్మంబుపైనూఁది యా
నిరతజ్ఞానసుకాంతి దర్పణమునన్ని స్సంగుఁడై తన్ను దా
నరయం గాంచినవాఁడు నిన్నుఁగనువాఁ డబ్జాక్ష నారా॥ ౬౯

మ. పరుషాలాపములాడనోడి మదినీ పాదార్చనారంభుఁడై
నిరసించేరికిఁ గీడు సేయక మదిన్నిర్మక్త కర్ముండునై
పరమానందనిషేధముల్ సమముగా భావించి వీక్షింపుమా
పరమజ్ఞాని భవత్కృపాంబొరయు నోపద్మాక్ష నారా॥ ౭౦

మ. ఒరులం దన్నెఱుంగు నయ్యెరుకయు న్నొప్పార నేకాంతమం
దరయం బైపడు నన్యభామినుల నాకాంక్షించు దూరత్వమున్
మరణావస్థను నీదునామములె సన్మానంబునందోచుటల్
ధరలోనన్నివి దుర్లభంబులు సుధాభామాక్ష నారా॥ ౮౧

మ. వెరవొప్పన్బహుశాస్త్రమర్మములొగి న్వీక్షించి వే తెల్సి మీ
వరనామామృతపూరమానుచుఁ దగన్ వైరాగ్యభావంబునన్
సరినశ్రాంతముఁ గోరువారు పిదపన్ సంసారమాతుః పయో
ధర దుగ్ధంబులు గ్రోలనేరరు వెసం దైత్యారి నారా॥ ౮౨

మ. వేదంబందు సునిశ్చయుండగు మహావేల్పెవ్వఁ డోయంచు నా
వేదవ్యాసపరాశరుల్ వెదకుచు న్వేడ్కొందు లేఁడంచు మీ
పాదాంభోజము లెల్లప్రొద్దు మదిలో భావింతు రత్యున్నతిన్
శ్రీదేవీ వదనారవింద మధుపా శ్రీరంగ నారా॥ ౮౩

మ. సుతదారాప్తజనాది విత్తములపై శూన్యాభిలాషుండునై
యతనోద్రేకయుతంబులై పొదలునయ్యేయింద్రియవ్రాతముల్
మృతిఁ బొందించి దమంబునన్ శమమునన్ మీరంగవర్తించు ని
ర్గతసంసారి భవత్కృపం బొరయు నోకంజాక్ష నారా॥ ౮౪

మ. ప్రమదం బారఁగ పుణ్యకాలగతులన్ భక్తిన్ననుష్ఠింపుమన్
నమరన్నన్న సువర్ణగోసభిల కన్యాధారుణీగ్రామదా
నములామ్నాయ విధోక్తి భూసురులకున్ సన్మార్గుఁడై యిచ్చువాఁ
డమరేంద్రార్చిత వైభవోన్నతుఁడగు న్నామీఁద నారా॥ ౮౫

మ. ఇలనెవ్వారి మనంబులందు లుకదా నెంతెంత గల్గుం దునా
కొలఁదిం జెందు వెలుంగుచుందువు వెసన్ గోవిందనీరూపులన్
యలర న్నంబుమితంబులై సరసిలో నంభోరుహంబుల్ దగన్
నిలనొప్పారెడు చందమొందెదవు తున్నీలాంగ నారా॥ ౮౬

మ. మదిలో నందమభక్తి పీఠముపయిన్ మానాథమీపాదముల్
గదియం జేర్చినవానికే దొడయుఁడన్ గానంచు నత్యున్నతిన్

పదిలుండై సమవర్తి భృత్యుచెవిలో భారంబుగాఁబల్కు మీ
పదపద్మార్చకు లెంతపుణ్యులో కృపాపారీణ నా॥ ౪౭

మ॥ కులమెన్నం గొలఁదేల యేకులజుఁడుం గోత్రాభిమానాఖిలా
వీలు నజ్ఞానము బాసి జ్ఞానము మదిన్ సంధించి శుద్ధాత్ముఁడై
యలరారం బరుసంబుసోఁకు నినుమున్ హేమాకృతిస్తోమమై
కలయున్నాకృతి వాఁడు ముక్తి కరుగుం గంజాక్ష నా॥ ౪౮

మ॥ నిరతానంద వియోగులై నిరసులై నిర్భాగ్యులై నీచులై
కరుణాహీనమనస్కులై కఠినులై కష్టాత్ములై నష్టులై
పరుషవ్యాధినిబద్ధులై పతితులై భగ్నాంగులై మ్రగ్గ వా
రరయం మిమ్మొగి నాత్మయం దిడనివా రబ్జాక్ష నా॥ ౪౯

మ॥ ఘనభోగాస్పదులై గతైనోమతులై కారుణ్యులై పుణ్యులై
ధనకీర్తిప్రదులై దయాభిరతులై ధర్మాత్ములై నిత్యులై
మనుజాధీశ్వరులై మనోజనిభులై మాన్యస్థులై స్వస్థులై
వనరన్నొప్పెడువారు నీపదరతుల్ వర్ణింప నా॥ ౫౦

మ॥ విదితామ్నాయ నికాయఘూతములలో విజ్ఞానసంపత్కళా
స్పదయోగీంద్ర మనస్సరోజములలో బ్రహ్మేంద్రదిక్పాలక
తి దళవాశ్రిత కిరీటరత్నములలో దీపించుచున్నట్టి మీ
పదపద్మంబులు భావగేహమున నే వర్ణింతు నా॥ ౫౧

మ॥ చెలియన్ యౌవనకాలమందు మరుఁడున్ వృద్ధాప్యవేళంబులన్
బలురోగంబులు నంత్యమందు యముడుం బాధింపఁబట్టయిన యీ
పలుజన్మంబులు చాలమారితి నయం బాలింపవే దేవ మీ
ఫలితానంద దయావలోకనము నాపైఁజేర్చి నా॥ ౫౨

మ॥ బలుకర్మాయత పాశబంధవితతిన్ బాహాపరిశ్రేణికిం
జలయంత్రాన్వితబంధయాతనగతిన్ సంసారకూపంబులో
నలరం దిమ్మిరుమాఁకు నన్ను నకటా! యార్తుండనై వేడెదన్
వెలయ న్నీకృపచేఁ దేయుమనవే విశ్వేశ నా॥ ౫౩

మ. మమహంకారవికారసంపద మహామత్తాలిలో నంధకా
రము చే ముక్తికి నేగుమార్గ మెఱుఁగ న్రాదింక నాలోనికిన్
విమలాపాంగదయాదివాకరు వెసన్ వీక్షింపఁ గాఁ జేయుమీ
కమలానంద విహారవక్షు లలితా! కంజాక్ష నా॥ ౧౪

మ. పరిపంథిక్రియ నెత్తి వెంటఁబడు నప్పాపాళికిం దూలి మీ
చరణాబ్జస్థితి పంజరంబు శరణేచ్ఛం జొచ్చితిం గావుమీ
బిరుదుం జూడుము మీరు సూడఁగ భవద్భృత్యుండు దుఃఖంబులం
బొరయ న్మీకపకీర్తి గాదె శరదంభోజాక్ష నా॥ ౧౫

మ. సతతాచారము సూనృతంబు కృపయున్ సత్యంబునున్ శీలమున్
నతి శాంతత్వము చిత్తశుద్ధికరమున్ నధ్యాత్మయున్ ధ్యానమున్
ధృతియుం ధర్మము సర్వజీవహితముం దూరంబుగా నుండె
సమ్మతికిం జేరువ మీనివాస సుఖమున్ మానాథ నా॥ ౧౬

మ. భవనాశిం గయ తుంగభద్ర యమునన్ భాగీరథిం గృష్ణవే
త్రవతి న్నర్మద పెన్నబాహుద పయోరాశి న్వియద్గంగయం
దవగాహంబున నైన పుణ్యములొగి న్నారంగ నేఁ డిచ్చుటన్
భవదంఘ్రిస్మరణంబునం గలుగు నోపద్మాక్ష నా॥ ౧౭

మ. ధర గ్రామాధిపు నింటిదాసుఁ డొరుకంతో ద్రోహముం జేసినన్
పరగం జెల్లుట సూచితీ భువన సంపాద్యుండ వై నట్టి మీ
వరదాసావలి దాసదాసినయి దుర్వారాఘముల్ జేసితిన్
కరుణం జేకొని కావుమయ్య త్రిజగత్కల్యాణ నా॥ ౧౮

మ. గణుతింపం బహుధర్మశాస్త్రనిగమాఘుం జెప్పుడు న్నిన్నకా
రణబంధుండను నత్తెఱంగు కడుదూరం బయ్యె నామానినం
బ్రణతుల్ జేసెదఁ గొంతయైన గణుతింపం బాటిలేకుండినన్
ఋణమా నానుతి నీవు శ్రీపతిని నీ కేలప్పు? నా॥ ౧౯

మ. కరినాథుండు జలగ్రహగ్రహణ దుఃఖాక్రాంతుఁడై యీశమీ
శరణంబన్న కృపానుభాను శతతేజస్స్ఫూర్తి యైనట్టి మీ

కరచక్రంబున నక్రకంఠము వెసన్ ఖండించి మించెందయా
పరసద్భక్త భయానకాపహర సత్ప్రాకార నా॥ ౯౦

మ. ఏ భావంబున నీదలంచె గజరాజేంద్రుండు, ఆపన్నుడై
యేభావంబున ద్రౌపదీయొసగె రమాక్షీశాయనె న్యాయసం
జేభావంబున నీశరణ్య మనెనో యీ గా కృపాదృష్టిచే
గాభావంబున నీతలంపు గలుగ న్నాకీయవే నా॥ ౯౧

మ. నీలగ్రీవుడు చేతిపుర్రె విడిచె న్నీయింతి భిక్షంబునన్
నీలగ్రీవుడు యోర్వలేక మ్రింగెదనరె నీ నామజపంబునన్
నీలగ్రీవుడు మించి త్రుంచె పురముల్ నీ ప్రాపు సేవించినన్
నీలగ్రీవుని శ్లాఘ్య భాగ్య కృపా నిత్యాత్మ నా॥ ౯౨

మ. నిను వర్ణించని నాలుక మారెగ మది నీ సత్కథాలాపముల్
విని మోదింపని వాడు చెవ్వు మరినీ వేషమ్ము మనోహరిని
హరి పూజింపని నాడు శాకకరముల్ కర్మక్రియాదంభుడై
తనలో గానని వాడు నీచమతి కో తత్వజ్ఞ నా॥ ౯౩

మ. నిను వర్ణింపని నీచబంధమతిదా నిర్మగ్నమూర్ఖాత్ముడై
పెనుదైవంబులు గోరితా మనమునం బ్రీతిన్ సుశీలంబుగా
ననలంబారిన భూతియందు వేల యన్నాజ్య హుతుల్ పూనివే
ల్చిన చందంబున వ్యర్థమై తనరుజా చిమ్మాప నా॥ ౯౪

మ. నినువర్ణింపనిజిహ్వ దాబడటికా? నీలాభ్రదేహాంగకా
నినునాలింపనిచెవ్లు దా బడటికా? నీరేజపత్రేక్షణా?
నినుబూజింపని కేలు దాబడటికా? నిత్యాహితాత్మా తలా?
నిను జింతింపని యాత్మదా బడటికా? సర్వాణ నారాయణా. ౯౫

మ. నీవే తల్లివి నీవె తండ్రివరయన్నీవే జగన్నాథుడౌ
నీ వనిశ్చలబాంధవుండవరయ న్నీవే గని సత్యుడౌ
నీవే శంకరమూలమంత్రమయుడౌ నీవే జగత్కర్తవున్
నీకేదిక్కను వారలే కడు నీవారు నారాయణా. ౯౬

మ. అపరాధంబులు నిన్ను నమ్మి వినమే నాజన్మపర్యంతమున్
విపరీతంబుగఁ జేసినాఁడఁ గ నీవేదిక్కు నాలోకన్
గపటం బింతయు లేక దండధరుసం గట్టేక రక్షింపుమీ
కృపకుం బాత్రుఁడ నయ్య ధర్మపురిలక్ష్మీనాథ నా॥ ౯౭

మ. చెల్లం జేసితి పాతకంబులు మదిన్ శ్రీనాథ నీ నామముల్
పొల్లుల్ బోవని నమ్మినాఁడ సిరిక న్నాపాంతకన్ గృపామూర్తివై
చెల్లం బోనను నమ్మి వీఁడని దయం జేపట్టి రక్షింపుమీ
తల్లిం దండ్రియు నీవుగాక యొరులే తర్కింప నా॥ ౯౮

మ. నరసింహాచ్యుత వాసుదేవ వికసన్నాళీక పత్రేక్షణా
ధరగోవింద ముకుంద కేశవ జగత్త్రాతాహి తల్పాంబుజో
దరదామోదర తార్క్ష్యవాహన మహా దైత్యారి వైకుంఠమం
దిర పీతాంబర భక్తవత్సల కృపం దీపింపు నా॥ ౯౯

మ. కడకంటం గడవేని సంపదలొసంగం గావింపు లక్ష్మీశ పా
ల్కడలిన్ వన్నెగ శాయివై భువనముల్ గల్పించు సత్పుత్రునిన్.
బొడమం జేసిన నాభిపంకజ జగత్పావిత్ర్య భాగీరథీ
పడతిం గన్న పదారవింద మిదె నే భావింతు నా॥ ౧౦౦

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్యప్రణీతంబైన నారాయణశతకంబున సర్వంబును సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

నారాయణ శతకము